www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 24 మార్చి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



జాతీయ వర్క్‌షాప్‌నకు కమిషనర్ హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు

విశాఖపట్నంలో ఈ నెల 22,23 తేదీల్లో రెండు రోజుల పాటు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ లు సంయుక్తంగా "ప్రయివేటు ఫైనాన్సింగ్ వినియోగం" పై జాతీయ వర్క్ షాప్ లో నగర పాలక సంస్థ కమిషనర్ హరిత హాజరైయ్యారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి విభాగాలు, పట్టణ స్థానిక సంస్థలు పాల్గొన్న ఈ సదస్సులో "ప్రయివేటు ఫైనాన్సింగ్" వినియోగంపై అవగాహన కల్పించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో వివిధ కార్పొరేషన్ల కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పాల్గొన్నారు.



టిడిపిలో ఎంఎల్‌సి జోష్..!

అనురాధ విజయంలో మనవారేనా..?

తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఖుషీ ఖుషీగా ఉంది. ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించింది. 34,110 ఓట్లు మెజార్టీ వచ్చింది. వైసిపికి కంచుకోట అయిన నెల్లూరులో ఈ ఫలితాలు ఆపార్టీకి కంటిపై కునుకు పట్టనివ్వడం లేదు. తాజాగా గురువారం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి. అనురాధ ఘన విజయం సాధించింది. ఈ విజయం వెనుక నెల్లూరు ఎంఎల్‌ఎలు కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. ఇద్దరు ఎంఎల్‌ఎలతో పాటు మరో ఎంఎల్‌ఎపై వైసిపి అధిష్టానం అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వైసిపికి కంచుకోటగా చెప్పుకునే నెల్లూరులో ఆపార్టీకి ఇబ్బంది పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సాధారణ ఎన్నికల్లో జిల్లాలోని ఇద్దరు ఎంపిలు, 10 మంది ఎంఎల్‌ఎలు, జెడ్‌పి ఛైర్మన్, మేయర్, ఎంపిపి, జెడ్‌పిటిసిలు దాదాపు అన్ని వైసిపి కైవశం చేసుకుంది. ఆపార్టీలో బలమైన నాయకత్వం ఉంది. ఇటీవల నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డిలు వైసిపికి దూరమయ్యారు. వైసిపి ఈ ఇద్దరు నేతలను పక్కన పెట్టి, ఇబ్బందులకు గురిచేస్తుంది,. గత కొద్ది రోజులుగా వైసిపికి వ్యతిరేకంగా పనిచేస్తామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. ఎవరూ ఊహించని విధంగా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కె.శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. సుమారు 34,110 ఓట్లు భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. ఈ విషయంలో నెల్లూరు జిల్లా కీలకంగా వ్యవహరించిందని చెబుతున్నారు. తాజా గురువారం అమరావతి అసెంబ్లీలో ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. టిడిపి అభ్యర్థి పి. అనురాధను నిలబెట్టారు. టిడిపికి కేవలం 19 ఓట్లు మాత్రమే ఉండగా, టిడిపి అభ్యర్థులను నిలబెట్టింది. ఎంఎల్‌సిగా ఎన్నిక కాడానికి 22 ఓట్లు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వైసిపి నుంచి వెనక్కి వచ్చిన నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డిలు టిడిపి అభ్యర్థికి ఓటు వేశారనే ప్రచారం సాగుతోంది. ఇవి కాకుండా అనురాధకు 23 ఓట్లు వచ్చాయి., మరో ఎంఎల్‌ఎ ఎవరు అనేన విషయంపై చర్చసాగుతోంది. కొందరు వ్యక్తులు జిల్లాకు చెందిన మరో ఎంఎల్‌ఎ క్రాస్ ఓటింగ్ చేశారని ప్రచారం సాగుతోంది. ఈ జాబితాలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేరు వినిపిస్తోంది. ఎంఎల్‌ఎలు టిడిపికి ఓటు వేశారనే ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు ఎవరు అనే విషయంపై వైసిపిలో మల్లగుల్లాలు పడుతున్నారు. టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి అనురాధ విజయం వెనుక జిల్లాకు చెందిన ఇద్దరు ఎంఎల్‌ఎల కీలకపాత్ర ఉందని తెలుస్తోంది. దీనిని బహిరంగ పరచకపోయినా ఇదే వాస్తవమని అటు ప్రతిపక్షం, ఇటు అధికారపక్షం చెబుతోంది. టిడిపి అనూహ్య విజయం వెనుక నెల్లూరు జిల్లా ఎంఎల్‌ఎలు కీలకంగా వ్యహరించారని, అధికారపార్టీ పతనం ప్రారంభమైందని టిడిపినేతలంటున్నారు.

సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

ఓటు వేసిన మహీధర్ రెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం అసెంబ్లీ హాల్‌లో ఎంయల్‌సి ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి అభ్యర్థికి ఆయన ఓటు వేశారు.

ఉపకార వేతనాలకు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ముగ్గురు నేషనల్ మీన్స్‌కమ్ స్కాల ర్‌షిప్‌కు ఎంపికయ్యారు. 2023 సంవత్సరానికి సంబంధించి ఎనిమిదో తరగతి చదువుతున్న బోడా నవ్యశ్రీ, పెగడా రాకేష్, చెరువుపల్లి హత్వికసాయికోఠిలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వర్ గురువారం తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి ప్రతి ఏడాది రూ.12వేలు చొప్పున నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి -కందుకూరు : కాకినాడ జిల్లా తొండంగి మండలం శంగ వక్షం గ్రామంలో నడింపల్లి రాజు అనే దళిత యువకుడిని దారుణంగా గొంతు కోసి చంపిన హంతకులను శిక్షించాలని వి.సి.కె. పార్టీ నాయకులు కసుకుర్తి మాల్యాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి ఆ గ్రామ పరిధిలో జరుగుతున్న తిరునాళ్ళ సందర్భంగా కాపు, దళిత యువకులకు మధ్య జరిగిన మాటలను తీవ్రస్థాయిలో పరిగణించిన కాపు యువకులు దళితవాడపై దాడి చేసి చుట్టపు చూపుగా వచ్చిన నడింపల్లి రాజు నిద్రిస్తుండగా అతని గొంతు కోసి చంపారు. ఈ ఘటనను విసికె పార్టీ తీవ్రంగా ఖండించింది.


సమీక్షిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి నెల్లూరు

ప్రధానమంత్రి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను విస్తతంగా చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0-6 ఏళ్ల వయసుగల చిన్నారులకు చిరుధాన్యాలను ఇప్పటినుంచే అలవాటు చేసేలా, గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వినియోగించేలా అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ పీడీలు సౌజన్య, సాంబశివారెడ్డి, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సిడిపిఓ అనురాధ, ఎన్జీవో కవితా రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి- కలిగిరి :మండల కేంద్రమైన కలిగిరిలో వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భద్రాద్రి రాములు విగ్రహానికి గోటితో వలిసిన, నాలుగు మండలాలకు సంబందించిన తలంబ్రాలు గురువారం కలిగిరమ్మ గుడి దగ్గర పూజలు నిర్వహించి భద్రాచలం తరలించారు. ఈ కార్యక్రమానికి కాకర్ల సురేష్ పాల్గొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాననికి విరాళం అందజేశారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేయరూ..!

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి తోడేరు కు వెళ్లే విద్యుత్ సరఫరా మెయిన్ లైన్ ఇది. పొదలకూరు రామ్ నగర్ పెట్రోల్ బంక్ (వెనకవైపు) సమీపంలో విద్యుత్ స్తంభం ఇటీవల కురిసిన వర్షానికి, గాలులకు ఒరిగింది పోయింది. ఈ విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు స్పందించలేదు. ఈ స్తంభం పడిపోతే పెద్ద ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ స్తంభాన్ని మరమ్మతులు చేయించి ప్రమాదం జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమీ పంలో పెట్రోల్ బంక్ ఉన్నందువల్ల ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

'ఇంటూరి' రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు : రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదర, సోదరీ మణులకు కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ ఆవిర్భ వించిన ఈ మాసాన్ని, ముస్లిలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. నెల రోజులపాటు కఠినమైన ఉపవాస దీక్ష ఆచరించడంతోపాటు, తమ దగ్గరున్న మొత్తంలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాలు చేయటం గొప్ప విశేషం అని ఆయన అన్నారు. క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావం ఈ మూడింటి కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం. ఉపవాస దీక్ష ద్వారా, మీ కుటుంబ మంతటికీ అల్లాహ్ ఆశీస్సులు కలగాలని ఆయన కోరారు.

విద్యార్థి దశలో క్రమశిక్షణ కీలకం : ఎంఇఒ

వలేటివారిపాలెం : విద్యార్థి దశలో క్రమశిక్షణే కీలకమని మండల విద్యాశాఖాధికారి రవి కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు, సర్వసతి పూజ గురువారం జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌విఎన్‌పి కమలకుమార్ అధ్యక్షత వహించారు. ఎంఇఒ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు చదివింది గుర్తుంచు కోవాలని, పరీక్షలు బాగా రాయాలన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్ గుత్తా గోపి మాట్లాడారు.

గాలి వాన బీభత్సం

కందుకూరు మండలంలో..

ప్రజాశక్తి -గుడ్లూరు

అల్పపీడన ద్రోణి కారణంగా మండలంలో గురువారం మధ్యాహ్నం గాలివాన బీభత్సవం సష్టించింది. దీంతో మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు చెట్లు కూలిపోయాయి. కందుకూరు ప్రధాన రహదారిలో గుండ్లపాలెం దగ్గర తాటి చెట్లు విరిగి రోడ్డు మీద పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మేఘాలు దట్టంగా కమ్ముకొని వర్షం తోటి విఫరీతమైన గాలులు వీయటంతో. ప్రత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.

కందుకూరు : కందుకూరు ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. భయంకరమైన ఉరుములు ఉరిమాయి. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా గాలివాన దాటికి చెట్లు పడిపోయాయి. రోడ్లకు అడ్డంగా చెట్లు పడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కందుకూరు పట్టణంలోని పార్కు రోడ్లో, టిఆర్‌ఆర్ కాలేజీ ప్రాంతంలో చెట్లు రోడ్డుకి అడ్డంగా పడ్డాయి. మున్సిపల్ అధికారులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు పడిన చెట్లను తొలగించారు. కందుకూరులో భారీ వర్షము, గాలులు, పిడుగులు తీవ్రముగా ఉన్నందున 132కెవి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

రెండు పాడి గేదెలు మృతి

మండలంలోని కొండికందుకూరు పంచాయతీ పరిధిలో పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మతి చెందాయి. గురువారం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సమీపంలోని చెరువు కట్టపై పిడుగు పడటంతో గ్రామానికి చెందిన కష్ణవేణికి చెందిన రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మతి చెందాయని స్థానికులు తెలిపారు. సుమారు 180,000 నష్టం వాటిల్లిందని బాధితురాలు కష్ణవేణి వాపోయింది. ఈ విషయాన్ని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య దష్టికి తీసుకొని రావటంతో సంబంధిత అధికారులైన పశు వైద్యులు సుధాకర్, తాహశీల్దార్ డి సీతారామయ్యకు తెలిపారు. స్పందించిన అధికారులు ఘటన స్థలం చేరుకొని ప్రమాద విషయాలను తెలుసుకొని నష్టపోయిన వివరాలను నమోదు చేసుకొని ఉన్నతాధికారులు తెలియజేస్తామని చెప్పారు.

గుడ్లూరులో...

కందుకూరులో...

అట్టలు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం, శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తునన పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అవసరమైన అట్టలు, పెన్నులు పంపిణీ గురువారం జరిగింది. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైతం అట్టలు అందించారు. పోలినేనిపాలెం పదో వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. 280 మంది విద్యార్థులకు అట్టలు అందించారు. ప్రధానోపాధ్యాయులు కమలకుమార్, డిఎస్‌కెవి ప్రసాదరావు, అనూరాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దాత ఆంజనే యులును అభినందించారు.

కందుకూరు : పట్టణంలోని బాయ్స్ హైస్కూల్లో హెచ్ఎం అనూరాధ, టీచర్లు గురువారం ఏర్పాటు చేసిన ఫేర్వెల్ ఫంక్షన్ కార్యక్రమంలో పోలినేనిపాలెం 10వ వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో స్కూల్లోని పిల్లలకు జరగబోనున్న పబ్లిక్ ఎగ్జామ్స్ సందర్భంగా 150 మంది పిల్లలకు ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేశారు. టీచర్ చిత్తారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సబ్సిడీపై జొన్నలు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : సబ్సిడీపై జొన్నలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వలేటి వారిపాలెం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కెవి బ్రహ్మయ్య గురువారం తెలిపారు. వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల పరిధిలోని పశువైద్యశాలలకు డిహెచ్ఎస్ -24ఎంఎఫ్ మల్టీకట్ వెరైటీ గడ్డిజొన్నలు ఉన్నతాధికారుల ద్వారా సరఫరా చేసినట్లు వివరించారు. 75 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : శోభాకృత నామ ఉగాది పండుగ రోజును పురస్కరించుకొని సరస్వతి సమాజం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వి.ఆర్ హైస్కూల్ విశ్రాంతి తెలుగు పండితులు మాచవోలు పట్టాభిరామారావు ముఖ్యఅతిథిగా హాజరై పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం డికెడబ్ల్యూ కళాశాల తెలుగు విభాగాధిపతులు డాక్టర్ వై దివ్య ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివ రించారు. మెపూరు పెంచలయ్య, టి.రమణయ్య, శ్రీధర్, వై.వెంకటేశ్వర్లు ఉన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

54వ డివిజన్‌లో..

నెల్లూరు : భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న పేర్కొన్నారు. గురువారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలో డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి రామన్న పాల్గొని ప్రసంగించారు. రామన్న మాట్లాడుతూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ తన 23 ఏళ్ల జీవితకాలంలో భగత్ సింగ్ చేసిన పోరాటం, చూపిన తెగువ, పట్టుదల, సమాజం పట్ల ప్రేమ, బాధ్యతలు వంటి అంశాలు నేటి యువతకు ఎంత స్ఫూర్తినిస్తాయని అన్నారు. జిల్లా కార్యదర్శి రమణ నగర కార్యదర్శి నరసింహ నగర అధ్యక్షులు ప్రసాద్ కిరణ్ నగర ఉపాధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు.

నెల్లూరు :లౌకిక భారతావణికి పోరాటం చేసి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ,రాజు గురు ,సుకుదేవ్‌ల 92వ వర్ధంతి సభలు నిర్వహించాలని పిడిఎస్‌యు పిలుపునిచ్చింది. గురువారం నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ మార్చి 23 నుంచి 30 వరకు 92వ భగత్ సింగ్ వర్ధిన్ సభలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చాలన్నారు. దేశంలో భగత్‌సింగ్ , రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో యువకులు లౌకిక భారత రక్షణకు ఉద్యమించాలన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యలు పోవాలన్నా ప్రజలందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం అందే వరకు ఉద్యమించాలన్నారు. పిడిఎస్‌యు నగర, రూరల్ నాయకులు విష్ణు ,చరణ్ ,రామోజీ , ఆశిర్ధన, ధన పాల్గొన్నారు

కాగడాల ప్రదర్శన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

54వ డివిజన్‌లో : స్థానిక 54వ డివిజన్ ప్రాంతం, భగత్‌సింగ్ కాలనీలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 92వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డివైఎఫ్ఐ నాయకులు ఉడతా ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా యువత మూడు జెండాల సెంటర్ నుంచి భగత్ సింగ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శశి, జాఫర్, సురేష్, జయరాం, కష్ణ, మస్తాన్, మాబాషా, షాజహాన్, అనీల్, చిన్న, మదన్, నాని, శ్రీహరి పాల్గొన్నారు.

20,21 డివిజన్లలో .. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డబ్బుగుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో 20, 21 డివిజన్లో కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటానికి డివైఎఫ్ఐ నేత డబ్బుగుంట శ్రీనివాసులు, దేవతాటి సతీష్ పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నయువత చేత ప్రతిజ్ఞ చేయించారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడారు. సిపిఎం శాఖ కార్యదర్శి పోతురాజు శ్రీనివాసులు, సిఐటి నాయకులు మనీ, మురళి, కన్నా, డివైఎఫ్ఐ నాయకులు సనత్, గుర వయ్య, గోపి, రత్నం, సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

25వ డివిజన్‌లో.. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ గార్ల 92 వర్ధంతిని పురస్కరిం చుకొని రూరల్ 25వ డివిజన్ "భగత్ సింగ్ కాలనీలో బి. బాబు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుకుదేవ్‌ల 92వ వర్ధంతి వేడుకలు స్థానిక డివైఎఫ్ఐ. సిపిఎం శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్. ప్రతాప్. సా బ్ జాన్. శ్రీనయ్య. రఫీ.ర మే స్. రాఘవ పాల్గొన్నారు.

అయ్యప్పగుడి సెంటర్‌లో... 26వ డివిజన్ అయ్యప్ప గుడి సెంటర్ వద్ద గల ఆటో స్టాండ్ నందు "భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ గార్ల చిత్రపటానికి సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. 26వ డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్‌కె కాలేషా, సిపిఎం రూరల్ కమిటీ కార్యవర్గ సభ్యులు కొండా. ప్రసాద్, కమిటీ సభ్యులు దేవతాటి. సంపత్ కుమార్, ఎస్‌కె . ఆదాం, బి. వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, శంకర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

30 డివిజన్‌లో.. రూరల్ 30 వ డివిజన్ "వైయస్సార్ నగర్ "నందు భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుకుదేవ్ ల 92వ వర్ధంతి వేడుకలు స్థానిక డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె


25వ డివిజన్‌లో..

21,22వ డివిజన్లలో..

కోటేశ్వరరావు పాల్గొని అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించిన టువంటి భారత యువకిశోరాలు దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరుకంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురుదేవుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం యువతీ యువకులు కృషి చేయాలన్నారు. నాయకులు వాసుదేవరావు, రమేష్ ,ప్రకాష్ ,పెంచలయ్య నారాయణ, సీనయ్య డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : భగత్ సింగ్ త్యాగం వృథా కానియ్యమని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.డి మున్న, పచ్చ రాజేష్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని నరుకూరు సెంటర్‌లో డివైఎఫ్ఐ, సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలు జరిగాయి. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో బ్రిటీష్ వాళ్ల చేతిలో ఉరికంభానికి వేలాడిన భగత్ సింగ్ రాజ్ గురు శుక్దేవుల ఆశయాల సాధనకు డివైఎఫ్ఐ ముందు ఉంటుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారు బోయిన రాజా మాట్లాడారు. డివైఎఫ్ఐ యూత్ వెంకటేష్, వేగూరు శ్యామ్, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరశురామయ్య, కమిటీ సభ్యులు గోపి, శివ, దయాకర్, భాష, శీను పడుగుపాడు రైల్వేగుడ్స్‌డ్ ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆకుల, నాసిన నారాయణ, శివయ్య, నక్కల సుబ్బా రావు పాల్గొన్నారు. మజ్జిగ చలివేంద్ర ప్రారంభించారు.

పొదలకూరు : పొదలకూరు రామ్ నగర్ పెట్రోల్ బంకు సమీపంలోని విద్యుత్ స్తంభం ఇటీవల కురిసిన వర్షానికి, గాలులకు ఒరి గింది పోయింది. ఈ విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు స్పందించలేదు. ఈ స్తంభం పడిపోతే పెద్ద ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ స్తంభాన్ని మరమ్మతులు చేయించి ప్రమాదం జరగకుండా చూడాల్సిన అవసరముంది. సమీపంలో పెట్రోల్ బంక్ ఉన్నందువల్ల ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

తోటపల్లి గూడూరులో..

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మోగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 17వ డివిజన్ పరిధిలోని అపోలో సెంటర్‌లో భగత్ సింగ్, రాజ్‌గురు ,సుఖదేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మోగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం డివైఎఫ్ఐ, సిఐటియు, విద్య ఫౌండేషన్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా అపోలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి యువత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 17వ డివిజన్ సిపిఎం శాఖ నాయకులు కట్టా సతీష్, డాక్టర్ శ్రీరాం సతీష్ సంయుక్తంగా మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు అతి చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకం పోరాటాలు చేసి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఉరికంభాన్ని ముద్దాడిన మహోన్నతులని కొనియాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య,15 డివిజన్ కార్యదర్శి అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండే కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

వైద్య శిబిరంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

రక్తదానం చేస్తున్న యువకులు

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి: జగనన్న మనబడి నాడు నేడు ఫేస్ -2 పనుల మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ లో మనబడి నాడు నేడు ఫేస్ 2 లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న వాటర్ ట్యాంక్ నుండి నీటి సరఫరా పనులను ఆయన పరిశీలించారు. పైప్ లైన్ గోడలకు గాడులు కొట్టి కనబడకుండా ఉండే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మండలంలో జగనన్న మనబడి నాడు నేడు ఫేస్ 2 పనులు 27 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల లో జరుగుతున్నాయని ఈనెల 14 నుండి 17 వరకు రెండు విడతలుగా నిధులు మంజూరై ఉన్నవని ఈ నిధులను ఉపయోగించి మనబడి నాడు నేడు ఫేస్ 2 పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మనబడి నాడు నేడు కమిటీ సభ్యులు బాధ్యత తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్‌లో శిక్షణ పూర్తి

ప్రజాశక్తి - కావలి: స్థానిక జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మెదటి, రెండ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "అడ్వన్స్ స్కిల్స్"నిమిత్తం ఈనెల 20,21,22,23వ తేదీలలో "మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌ఆఫ్ ఇండియా"వారి సహకారంతో మైక్రోసాఫ్ట్‌ఎక్సెల్ సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో 103 మంది విద్యార్థులు ఈకోర్సును పూర్తి చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జె.బి.కళాశాల రెక్టార్ ఛాంబర్‌లో సర్టిఫికెట్లను రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.బి.డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఎక్సెలెన్స్, క్రీడలు, సమాజం పట్ల అవగాహన సేవాభావం వంటి అంశాలలో కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత 75 సంగలనుండి విద్యార్థుల,టీచర్ల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తమవంతు కృషి ,సహకారం అందిస్తుందని, దీని ఫలితంగానే 'నాక్'చే 'ఏ'గ్రేడ్ రెండు పర్యాయాలు, సిపిఇ స్టేటస్ రెండుసార్లు ,రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాశాలగా రాష్ట్ర ప్రభుత్వం చేత "డాక్టర్ వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డ్" సాధించడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పాటు విద్యార్థులకు అడ్వన్స్ స్కిల్స్ నేర్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. కార్యక్రమంలో "మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా" ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.కె.షరీఫ్ ,సెల్ఫ్‌ఫైనాన్స్ డైరెక్టర్ అండ్ హెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపకులు జె.కృష్ణప్రసాద్‌బాబు, డాక్టర్ టి.విశాలాక్షి,తదితరులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలు
గ్రామాభివృద్ధికి తోడ్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు గ్రామాభివృద్ధికి దోహద పడతాయని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి బి. చిరంజీవి తెలియజేశారు. గురువారం ఆయన మండలంలోని కరటంపాడు, చెత్త సంపద కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తుందని ఇందులో భాగంగా పలుచోట్ల చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేసి వర్మి ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తారని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు అందిస్తే కెమికల్ రహితమైన పంట పండి, ఇతర కూరగాయలు ప్రజలకు కెమికల్ లేని ఆహారం దొరుకుతుందని తెలియజేశారు. ఇటువంటి ఉపయోగ మైన ఎరువు ఏవిధంగా తయారు అవుతుందో అందరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో డివిజన్‌లోని ఒక చెత్త కేంద్రం ను పరిశీలించి అక్కడ డివిజన్ లోని అన్ని మండలాల వారికి శిక్షణిచ్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన చేసుకొని మీ ప్రాంతాల్లో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిడిఒ సి. శ్రీనివాసులతోపాటు సీతారాంపురం వింజమూరు, ఎఎస్.పేట మండలాలకు చెందిన ఎంపిడిఒలు విస్తరణ అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, ఎన్‌జిఒలు, కరటంపాడు కార్యదర్శులు అంకయ్య, ప్రసాదులు, జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగల పుల్లయ్య మాట్లాడుతూ దాదాపుగా రెండు సంవత్సరాల క్రితం అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు.ఆ స్థలాలలో ఇంతవరకు కనీస వసతులైన కరెంటు, మంచినీటి వసతులు కల్పించలేదు . స్థలాలలో కంపచెట్లు పెరిగి అడవిని తలపించే విధంగా ఉన్నాయన్నారు. కనీస వసతులు ఏర్పాటు చేసి కంప చెట్లను తొలగించినట్లయితే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటా రన్నారు. స్థలాలు వదిలేస్తే అన్యా క్రాంతం అయ్యే పరిస్థితి ఉందన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు అన్యక్రాంతమైన సందర్భాలు ఉన్నాయన్నారు. అందరికి కాలనీ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అనంత సాగరంలో అనేకమంది పేదలు ఇళ్లు లేక బాడుగ ఇళ్లల్లో ఉంటున్నారు. నెలకి వేలకు వేలు బాడుగలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు..అనంతరం తహశీల్దార్ హౌసింగ్ ఎఇకి వినతిపత్రం ఇచ్చారు. మండల గృహ నిర్మాణ శాఖ ఎఇ స్పందిస్తూ 15 రోజుల్లో అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అమలు కాకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తామని సిపిఎం నాయకులు అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, రాట కొండ పెంచలనాయుడు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించి ఏర్పాట్లు అన్ని ఇప్పటికే పూర్తి చేసినట్లు స్టేట్ వక్ఫ్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ దర్గా ఎగ్జిక్యూటివ్ అధికారి (ఇఒ) మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఆయన గురువారం దర్గా వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవిత్ర రంజాన్‌లో ఉపవాసాలు ఉండే భక్తులకు తెల్లవారుజామున "సైరీ" సాయంత్రం "ఇఫ్తారీ" లో అన్నదాన ఏర్పాటు తోపాటు ఉపవాసాలు ఉండే భక్తులకు సాయంత్రం "ఆష్ "గంజి" చల్లటి తాగునీరు తదితర వాటినీ ఏర్పాటు చేయనున్నామని ఈ రంజాన్ నెల మొత్తం దర్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్టు పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించా మన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలైన తరాబి నమాజ్ కు హైదరాబాద్ నుండి ప్రత్యేక ఇమామ్ ను పిలవడం జరిగిందని గతంలో కంటే మెరుగ్గా అన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రైతులకు నష్టపరహారం అందించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలం, అల్లిమడుగు పంచాయతీ కడనూతల, తెల్లగుంట, కోరుపల్లి గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న వరినారుమళ్లను మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల కార్యవర్గ సభ్యులు పోట్లూరి శ్రీనివాసులు ,సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఎస్ కె అన్వర్ భాషలు పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ బోగోలు మండలంలో రైతులు ఎకరాకి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు ఖర్చు చేశారని, అకాల వర్షాలతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారన్నారు. సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న వరి నాట్లను ప్రభుత్వం ఉన్నతాధికారులను పంపించి రైతులకు వెంటనే నష్టపరిహారం అందించేలా ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారుకార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్ బాషా, రైతులు తదితరులున్నారు.

585పొగాకు బేళ్లు కొనుగోలు....

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి తిక్కవరం క్లస్టర్‌కు చెందిన రైతులు 585పొగాకు బేళ్ళను రైతులుతీసుకువచ్చారు.వీటిలో 533బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలతో 30పొగాకు బేళ్లను తిరస్కరించగా,.అధిక బరువుతో ఉన్న 22పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు.వీటిలో ఎన్ ఎస్ 05, ఎన్ బి 01,సి ఆర్ 24ఉన్నాయి.కిలో పొగాకు గరిష్ట ధర 200రూపాయలు కాగా కనిష్ట ధర 185రూపాయలు.సగటు ధర 198.73నమోదు అయిందని, ఈ వేలం లో 8మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-కోవూరు

ఉద్యానవన పంటలను మరింతగా ప్రోత్సహించి రైతులకు సుస్థిరమైన ఆదాయం అందేలా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) అమలు చేస్తున్నట్లు కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు.గురువారం కోవూరు మండలం, లేగుంటపాడులో గల ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంఘం కేంద్రాన్ని కలెక్టర్ శ్రీ చక్రధర్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ శ్రీ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డితో కలసి సందర్శించారు. ఈ సంధర్భంగా ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంఘంలో అమలు జరుగుచున్న కార్యకలాపాలను, వ్యవసాయ ఉత్పత్తులు,



పరిశీలిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

మార్కెటింగ్ సదుపాయాలు తదితర విషయాల గురించి జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు సంఘం సభ్యులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం మండలం, రెడ్డిపాలెంలో నూతనంగా నిర్మించిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్భంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోల్డ్ స్టోరేజ్ రూమును పరిశీలించి, సంఘ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగితెలుసుకున్నారు. కలెక్టర్ సంఘం సభ్యులతో మాట్లాడుతూ అన్న దాతల ఆదాయం రెట్టింపు చేయడానికి, వారికి ఆర్థిక మద్దతు అందించేందుకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్కీమ్‌ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచిం చారు.కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో ఉద్యాన పంటలను, దాని అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించే విధంగా కన్వర్జెన్సీ మోడ్ లో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ను ఏర్పాటు చేసి రైతులకు సుస్థిరమైన ఆదాయం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఎప్పటినుండో ఏర్పాటైన లేగుంటపాడు ఫార్మర్స్ ప్రొ డ్యూసర్ ఆర్గనైజేషన్‌కు ఎంతో ప్రజాధరణ ఉందన్నారు. ఈ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు తయారు కావడం జరుగుచున్నదని, దీనిద్వారా 1500 మంది రైతులు లాభపడుచున్నారన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులను, వారు తయారు చేసిన ప్రొడక్ట్స్ కు వాల్యూ అడిషన్ చేస్తూ లాభసాటి మార్గంలో సహకార పద్ధతిలో ప్రోత్సహించే విధంగా ఎఫ్.పి.ఓ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్న దాతల ఆదాయం రెట్టింపు చేయడానికి, వారికి ఆర్థిక మద్దుతు అందించేందుకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్కీమ్‌ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, తహశీల్దార్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి: భగత్‌సింగ్,రాజ్,గురు,సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక వెంగళరావు నగర్‌లోని విజేత ట్యూషన్‌లో డివైఎఫ్‌ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల నరసింహం మాట్లాడారు.కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు, పి కోటేశ్వరరావు, బోగిశెట్టి వేణు, ఉపాధ్యాయులు అన్నవరం రమణ, పూర్ణ చంద్ర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



కావలిలో

కావలి

భగత్ సింగ్ విగ్రహానికి గురువారం ఎపి వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గా బాబు ఆరుమ్ముర సుబ్రమణ్యంలు పూలమాలేసి, ఘన నివాళులర్పించారు. యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

కోవూరు

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి సురేంద్ర అన్నారు. గురువారం కామ్రేడ్ సీతాపోలయ్య భవనంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం కోవూరు బజార్ సెంటర్లో కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు వెంకటేష్, గోవర్ధన్, శివ, సురేష్, రాము, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, సిపిఎం నాయకులు సుబ్బారావు, ఎస్‌కె ఖాదర్ బాషా, పెద్ద అబ్బయ్య, ఆవాజ్ జిల్లా కమిటీ నాయకులు చాన్ బాషా, అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు
శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కావలి.: జాతీయ స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో (3ర్డ్ ఇయర్ బి.కామ్) చదువుతున్న కావలి పట్టణంకు చెందిన జె.కోమలి ఎంపిక అయినట్లు కళాశాల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానా లో మార్చి 23 నుంచి 26 వరకు నిర్వహించే 69వ జాతీయ స్థాయి సీనియర్ మహిళా ఆంధ్ర కబడ్డీ జట్టుకు ఆమె ఎంపికైనట్లు తెలిపారు. ఆమె ఎంపికపై శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నగళ్ల శ్రీనివాస కిరణ్, ప్రిన్సిపల్ షేక్ బీబావలి, ఏఓ డాక్టర్ ఎం. సాంబశివయ్య, పిడి వి.శ్రీనివాసులు, కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం

ప్రజాశక్తి-సంగం: జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దువ్వూరు ,సంగం మండలం నందు పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు తాటికొండ మోహన్‌కు ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం రోటరీ క్లబ్ నెల్లూరు వారు ఏనుగు సందర రామిరెడ్డి రోటరీ ఆడిటోరియం ,నెల్లూరులో ఉగాది పురస్కారాలు 2023 గాను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు హాజరై తెలుగువారు జరుపుకునే ఉగాది పండుగ గొప్పతనాన్ని తెలియజేశారు.

పక్షోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: ఐసిడిఎస్ తుమ్మలపెంట సెక్టార్ లోని అన్నగారి పాలెం పంచాయతీ పరిధిలోనని ఒట్టూరు,-1, ఒట్టూరు-2, అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని మార్చి20 నుండి ఏప్రిల్ 3వతేదీ వరకు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని సుభాషిణి తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా సంబంధిత పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ఆహారంలో మినుములు, నెయ్యి, బెల్లం తో కలిపి సున్నివుండలు తయారు చేసుకుని ప్రతిరోజూ క్రమం తప్పకుండా సిల్లలు, తల్లులు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్ భువనేశ్వరి, జ్యోతి, ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ.వెంకట రమణమ్మ, ఎ.వి.రమణమ్మ. గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక జిల్లా ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులు గురువారం సరస్వతిదేవి విగ్రహాన్ని పూలమాలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను సరస్వతి దేవి పాదాల ముందు ఉంచి పూజలు చేశారు. విద్యార్థులుఅమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లాలని ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న విద్యార్థులకుస్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రజల ఆదరణ దీవెనలతో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం, తెడ్డుపాడు గ్రామం కాకర్ల సురేష్ తమ చారిటబుల్ ట్రస్ట్‌తో విస్తత పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని సత్వరమే కొన్ని సమస్యలను పరిష్కరించారు.అనంతరం ఎస్సీ కాలనీలో తలసేమియాతో బాధపడుతున్న తాళ్లూరి ఆన్విత్ ను పరామర్శించి 25 వేలు అదే కాలనీలో పక్షవాతంతో బాధపడుతున్న నర్రవాడ ప్రసాద్ కు 20వేలు, అంగవైకల్యంతో బాధపడుతున్న తాళ్లూరి ప్రనేష్ కు 10వేలు, క్యాన్సర్ తో బాధపడుతున్న చెనికల మాలకొండయ్యకు 20వేల రూపాయల తక్షణ సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, మచ్చ వెంకటరమణయ్య, గుర్రం కొండయ్య చౌదరి, కాకర్ల రామకష్ణ, దారపనేని చెన్నకేశవులు,గోగినేని రామూర్తి, కష్ణయ్య, గడ్డిపూడి సుబ్బారాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-కావలి: కావలి రవి నర్సింగ్ హోంలో, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన, ఫిబ్రవరి 28వతేది జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం విజయవంతమైన శుభసందర్భంగా...పూర్వపరాలను విశ్లేషించుకొని సభ్యుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు బెజవాడ రవికుమార్, వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఫిబ్రవరి లో జరిగిన సైన్స్ వారోత్సవాలలో పాఠశాలల యాజమాన్యం, తల్లిదండ్రులు, విద్యార్థులు,విశేష స్పందన కనుబరిచారని, చాలా సంతోషంగ ఉందని పట్టణ జానవిజ్ఞాన వేదిక విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన, కల్పించారు.ఫిబ్రవరీ 28వ తేదీన నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం రోజున బహుమతి ప్రదానంతో తల్లిదండ్రులు, విద్యార్థులు సంతోషం, ఆనందం వ్యక్త పరిచారు.ఈ నేపథ్యంలో జె.వి.వి.కార్యవర్గ సభ్యులు విస్తృత సేవలు అందించారన్నారు.వారికి, జ్ఞాపికలు బహుకరించారు.గౌరవఅధ్యక్షులు, బి.రవికుమార్ అధ్యక్షులు, తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి,హరినాథ్, ఆకుల రమణయ్య, ఖాదర్ బాషా, వెంకయ్య, కందికట్టునారాయణ, కళ్యాణి, హరినారప రెడ్డి, రఫీ, హరిచంద్రారెడ్డి, కత్తిశ్రీనివాసులు పాల్గొన్నారు.

వెలుగొండ' కలగా మిగిలేనా..?
నిలిచిన రిజర్వాయర్ పనులు
ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-వరికుంటపాడు: జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గాలకు వరప్రసాదినిగా చెప్పుకునే వెలుగొండలో అంతర్భాగమైన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు అందని ద్రాక్షగా మిగిలి దర్శనమిస్తుంది. నిన్నటి వరకు నత్తనడకన సాగిన పనులు ప్రస్తుతం నిలిచి ఇక పనులు సాగడం కలగానే మిగిలాయని నియోజకవర్గ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వైఎస్ హయాంలో శిలాఫలకం..

2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు శిలాఫ లకాన్ని ఆవిష్కరించారు. 1650 మీటర్ల పొడవు, 32 మీటర్ల ఎత్తుతో పెద్దిరెడ్డిపల్లి వద్ద నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులో ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు ఎడమ వైపు కాలువ నుంచి 2.501 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా రూపకల్పన చేశారు. తద్వారా ఆయా నియోజకవర్గాల ప్రజలకు సాగు, తాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో రూ.1,100 కోట్లతో పెద్దిరెడ్డిపల్లి వద్ద చేపట్టిన ప్రాజెక్టుకు ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలు 2007లో శంకుస్థాపన చేశారు. 2009లో పనులు ప్రారంభించారు. తొలుత జోరుగా పనులు సాగాయి. 2016 నుంచి పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నా పనులు మాత్రం ఆశించిన రీతిలో ముందుకు సాగ లేదు. అంతంత మాత్రంగా సాగిన పనుల్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ అక్కడి నుంచి యంత్రాలు, సామగ్రిని తీసుకొని వెళ్లిపోయి.. పనులు ఆపేసి ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చేసిన పనులు వథా..

చేపట్టిన అరకొర పనులు సైతం శిథిలావస్థకు చేరాయి. పనులు నిలిచిపోవడంతో ఆ ప్రాంతంలో కంపచెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. వాటి ప్రభావంతో రిజర్వాయర్ కట్ట నెర్రెలు భారీ అలాగే రివిట్మెంట్ పనులు సైతం అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వర్షాలు కురిసినా, పశువులు సంచరించిన సమయాల్లో కింది భాగంలోని కోతకు గురైంది. దీంతో అటువైపు చూసిన ప్రతి ఒక్కరూ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నటికి పూర్తయ్యేనో..?

ప్రాజెక్టు పనులు 2013 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఆ సమయానికి పూర్తికాక మరో రెండేళ్ల పాటు గడువు పెంచారు. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోగా, సమగ్ర పర్యవేక్షణ సైతం కొరవడడంతో ఈ పరిస్థితి దాపురించింది. దీంతో ఈ ప్రాజెక్టు ఎప్పటికి అందుబాటులోకి వస్తుందోనని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు దష్టి విద్యార్థులు సారించి ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

పలుచోట్ల ఉగాది సంబరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిఎస్‌ఆర్ సెంటర్‌లో ఉగాది పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి సుమారు 950 కప్పుల ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు , పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సంవత్సర ఉగాది పండుగ ప్రాముఖ్యత విశిష్టతను ప్రజలలోకి తీసుకువెళ్లి మన సాంప్రదాయాలను కాపాడాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక సమత సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సత్యంజీ హాజరయ్యారు. ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట, మర్రిపాడు, అపస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో

తెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాదిని ఆహ్వానిస్తూ జరుపుకున్న ఉగాది సంబరాలలో భాగంగా మేధా పాఠశాల ప్రాంగణంలో ఉగాది సంబరాలు సంబరాలు అంటాయి. భాషాభిమానులు , శ్రేయోభిలాషులు , మిత్రుల ఆదరాభిమానాలతో తెలుగు ధనం , తెలుగు సాంప్రదాయాలు ఉట్టి పడేటట్లు ఉగాది సంబరాలు జరిగాయి.

అనంతరం దాతలను సన్మానించారు. ఉగాది ప్రాశస్త్యం గురించి ప్రచార కార్యదర్శి కళా తపస్వి విశ్వనాథ్ అభినయాన్ని సాంస్కతిక కార్యక్రమాలలో భాగంగా మేదా , ప్రగతి, శ్రీనివాస పాఠశాల విద్యార్థులు శ్రీమతి వెంగమ్మ విద్యార్థులు భారతీ కళానికేతన్ విద్యార్థులతో సంప్రదాయ జానపద నత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గోవింద్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గౌరవ అధ్యక్షులు ఎస్వీ రమణయ్య సహా ధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శి రవీంద్ర కుమార్ , టి సి వి సుబ్బయ్య కేవీ శేషారెడ్డి పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ కార్యాలయం - ఉలవపాడు

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.09/2023 **టెండరు ప్రకటన** **తేది: 23-03-2023**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, ఉలవపాడు గ్రామ పంచాయతీ నందు ఒక సంవత్సర కాలమునకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ దిగువ చూపిన షెడ్యూలు ప్రకారము సీలు వేసిన టెండర్లు తేది: 25-03-2023 న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయితీ కార్యదర్శిగారి చేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని అనుమతించబడును. అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరులో పాల్గొను వారు నిర్ణయించబడిన దరావత్తు చెల్లించి, రసీదు పొంది టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	సంఖ్య	ధరావత్తు
1	కాంట్రాక్టు పద్ధతిపై స్వీపర్లుగా పనిచేయుటకు	19 మంది ఒక్కొక్కరికి	రూ. 100
2	కాంట్రాక్టు పద్ధతిపై శానిటరీ మేస్త్రీగా పనిచేయుటకు	1	రూ. 100
3	కాంట్రాక్టు పద్ధతిపై ఆఫీస్ సబార్డినేటర్‌గా పనిచేయుటకు	1	రూ. 100
4	కాంట్రాక్టు పద్ధతిపై ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుటకు	1	రూ. 100
5	కాంట్రాక్టు పద్ధతిపై P.W.S స్కీము ఫిట్టర్‌గా పనిచేయుటకు	1	రూ. 100
6	కాంట్రాక్టు పద్ధతిపై P.W.S స్కీము నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు	1	రూ. 100
7	కాంట్రాక్టు పద్ధతిపై R.O. ప్లాంటులు రెండింటికి ఆపరేటర్‌గా పనిచేయుటకు	1	రూ. 100
8	కాంట్రాక్టు పద్ధతిపై చెత్త తోలుటకు కాంట్రాక్టరు డ్రైవర్‌గా పనిచేయుటకు	2	రూ. 100

నిబంధనలు :- 1. పై తెలిపిన పనులు చేయుటకు అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చేయబడును. 3. పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీకి కలదు. 4. కాంట్రాక్టు ఒక సం॥ కాలము మాత్రము. 5. కాంట్రాక్టర్లను గ్రామ పంచాయతీ సిబ్బందిగా పరిగణించబడరు. 6. టెండరు ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామపంచాయతీకి కలదు.

సం/- బి. జయమ్మ, పంచాయతీ కార్యదర్శి,
ఉలవపాడు గ్రామ పంచాయతీ, ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-అల్లూరు

:ప్రధానంగా చిరుధాన్యాలను అలవర్చుకుంటే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇస్కపల్లి పాలెంలో పోషణ పక్వాడ అనే కార్యక్రమం పై గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ముందుగా పౌష్ఠికాహారం ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాల్లో ఉన్న పీచు పదార్థాల ఉపయోగాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే ఏ వ్యాధులు దరి చేరని తద్వారా బీపీ, సుగర్ గుండె జబ్బులను అధికమించవచ్చునని తెలియజేశారు. అతి తక్కువ ఖర్చుతో కూడిన సూక్ష్మ పోషకాలతో వ్యాధి నిరోధక శక్తిని శరీరంలో పెంపొందించు కోవచ్చున్నారు. కార్యక్రమంలో సౌజన్య, ప్రసన్న, సిసి విజయలక్ష్మి తదితరులున్నారు.

CHANGE OF SURNAME

I, KATAM MANUSHA (Before marriage) wife of PERAM SRIKANTH REDDY, Resident of D.No 27-2-639, Near Kinnera Apartments, A C Nagar Main Road, NELLORE City, SPSR Nellore Dt., is hereby declare that I have changed my surname as

PERAM MANUSHA
(after marriage)
hereafter call all purpose in future

BEFORE THE ARBITRATOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT, GROUND FLOOR, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT BUILDING NANDANAM, CHENNAI - 600 035.

Mrs.P.P.SUMATHI, MBA., ARBITRATOR
CENTRAL CHENNAI DISTRICT CHIT FUND CASES COURT
CHENNAI - 600 035.

ARBITRATION CASE NO:400 / 2022

MUTHOOT PAPPACHAN CHITS (INDIA) PVT LTD, New No.651, Old No.369, E.V.R.Road, 1st Floor,. Arumbakkam, Chennai - 600 106
... Petitioner / Disputant
Versus
KALAVAGUNTA GAYATHRI
and Others ... Respondents/Opponents
1. **Mr.Rudra Prakash Manna,** S/o. **Kartik Manna** - D3, No.13/351, ChinnaBajar, Srivari Complex, Kakarla Vari Street, Nellore, Andhra Pradesh,Pin- 524 001.
2. **Mr.ChiviniguntaManikumar,** S/o. **Chivinigunta Rosaiah Achari** - D5, No.19-1-537, Kamati Street, China Bazaar, Nellore, Andhra Pradesh, Pin- 524 001.

Please take a Notice that in the Claim Petition filed against you. Since you are included as one of the Respondent in this case, you are hereby ordered to appear in this court on**05-04-2023** at the time of **11.00** AM otherwise you will be decided as Exparte.

ARBITRATOR
CENTRAL CHENNAI DISTRICT CHIT FUND CASES COURT
CHENNAI - 600 035.

Before The III Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 125 / 2009
Nulaka Subrahmanyam - Claimant
Vs
1. A.Rama Devi
and another - Respondents

Notice

To,
R1. A. Rama Devi, W/o **Jampaiah,** Lorry Owner, residing at Quarter No.T2-413, P.V. Colony, Manuguru-507117, Kammam District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే27-03-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

కావలి సీనియర్ సివిల్ జడ్జివారికోర్టులో..
EP No. 9/2021
OSNo.103/2015

Between:
కూరపాటి సుబ్రమణ్యం,
S/o **రామయ్య,** కావలి ... DHR
Vs
1) **మట్టెపు మాలకొండయ్య,** S/o **తిరుపాలు.**
2) **మట్టెపు జగన్‌మోహన్,** S/o **మాలకొండయ్య,**
3) **మట్టెపు మహేంద్రబాబు,** S/o **మాలకొండయ్య,**
చినక్రాక గ్రామం, జలదంకి మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - JDRs

వేలం ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యీ నంబర్ను, ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టులో **తే.10-04-2023**దిన **ఉదయం 10.30**గంటల నుండి బహిరంగముగా వేలము వేయబడును. కావున పాటదారులు హాజరై, వేలంపాటలో పాడుకొనవచ్చును.

షెడ్యూలు వివరం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రి.డి.యిలాకా కావలి స॥రి॥లో చేరిన జలదంకి మండలం చినక్రాక గ్రామపంచాయతి, చినక్రాక గ్రామంలోని **సర్వేనెంబరు. 272-3లో య.1-45సెంట్లు లేక 0.586 హెక్టార్ల** మాగాణి భూమికి **హద్దులు:-తూర్పు:**మట్టెపు మాల్యాద్రి గారి భూమి, **దక్షిణం:** నల్లూరు శేషయ్య వగైరాల భూమి., **పడమర:** రావూరు గోపాలరెడ్డిగారి భూమి. **ఉత్తరం:** సూరం అబ్బిరెడ్డి గారి భూమి.
యిందుకు
DHR విలువ : **రూ.8,00,000-00లు.**
అమీనా గారి విలువ : **రూ॥ 15,00,000-00లు.**
రిజిస్ట్రార్‌గారి విలువ : **రూ॥ 5,00,000-00లు.**
వేలం వాయిదా: **10-04-2023.**
FHg :**17-04-2023.**

ఇట్లు
షేక్.రహిమాన్‌సాహెబ్, MA.ML.
DHR అడ్వకేట్,కావలి.